'సోషల్' బానిసలుగా విద్యార్థులు

ముదిరిపోయిన సెల్‌ఫోన్ వ్యసనం

82% మంది సోషల్ మీడియాకే అంకితం • 34% మంది వద్ద సొంత స్మార్ట్‌ఫోన్లు

విద్యకు వినియోగించేవారు తక్కువే • ఏఎస్ఈఆర్ నివేదికలో చేదు నిజాలు

హైదరాబాద్, జనవరి 29 (నమస్తే తెలంగాణ): పాఠశాల విద్యార్థుల్లో సెల్‌ఫోన్ వ్యసనం ముదిరిపోయింది. వారిలో చాలా మంది సోషల్ మీడియా మోజులో చిక్కుకుపోయారు. 14-16 ఏండ్ల మధ్య వయస్కుల్లో ఏకంగా 82% మంది తమ స్మార్ట్‌ఫోన్లను సోషల్ మీడియా కోసమే ఉపయోగిస్తున్నారు. వయసులవారీగా చూస్తే.. 14 ఏండ్ల వయస్సుల్లో 79% మంది, 15 ఏండ్ల వయస్కుల్లో 82.2% మంది, 16 ఏండ్ల వయస్కుల్లో 82.5% మంది సోషల్ మీడియాలో మునిగిపోతున్నట్టు వార్షిక విద్యాస్థాయి నివేదిక (యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్టు) వెల్లడించింది. 14-16 ఏండ్ల వయస్కులు విద్యకు సంబంధించిన విషయాలను తెలుసుకునేందుకు స్మార్ట్‌ఫోన్లను అంతంత మాత్రంగానే ఉపయోగిస్తున్నట్టు ఈ నివేదిక తేల్చింది.

బాలురే స్మార్ట్

- బాలికలతో పోల్చితే బాలురే అధికంగా స్మార్ట్‌ఫోన్లను, సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నట్టు ఏఎస్ఈఆర్ వెల్లడించింది.
- రాష్ట్రంలోని 96% మంది విద్యార్థుల ఇండ్లల్లో స్మార్ట్‌ఫోన్లు ఉన్నాయి. 97% మంది బాలురు, 94%మంది బాలికల ఇండ్లల్లో స్మార్ట్‌ఫోన్లు ఉన్నట్టు తేలింది.
- సామాజిక మాధ్యమాల నుంచి రక్షణ పొందే విషయమై విద్యార్థులకు అవగాహన బాగానే ఉన్నది. ఖాతాను బ్లాక్ చేయడంపై 67.2% మంది, పాస్‌వర్డ్ మార్చడం 62% మంది, ప్రొఫైల్‌ను గోప్యంగా ఉంచుకోవడంపై 60.8% మంది విద్యార్థులు అవగాహన కలిగి ఉన్నారు.
- చదువు కోసం స్మార్ట్‌ఫోన్లను వాడుతున్న విద్యార్థులు 61.1% మందే. బాలురలో 60.7%, బాలికల్లో 61.5% మంది చదువుల కోసం స్మార్ట్‌ఫోన్లను వినియోగిస్తున్నారు.
- విద్యార్థుల్లో 34.3% మందికి సొంత స్మార్ట్‌ఫోన్లు ఉన్నాయి. బాలురలో 39% మంది, బాలికల్లో 29% మంది సొంత స్మార్ట్‌ఫోన్లను కలిగి ఉన్నారు.
- వయసులవారీగా చూస్తే.. 16 వయస్కుల్లో 46.3%, 15 ఏండ్ల వయస్కుల్లో 29%, 14 ఏండ్ల వయస్కుల్లో 31.11% మంది స్మార్ట్‌ఫోన్లను కలిగి ఉన్నారు.
- విద్యార్థుల్లో 88.6% మంది యూట్యూబ్‌లో వీడియోలను వీక్షించేందుకు, 89% మంది అలారమ్ కోసం, 84.4% మంది సమాచార సేకరణ కోసం స్మార్ట్‌ఫోన్లను వాడుతున్నట్టు చెప్పారు.

మంచినీటి బావిలో వేడినీళ్లు

దండేపల్లి, జనవరి 29 : మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం మాదాపూర్‌లో ఆవునూరి మధుకర్‌కు సంబంధించిన మంచినీటి బావిలో నీళ్లు పొగలు కక్కుతున్నాయి. చుట్టుపక్కల బావులలో చల్లగా ఉంటున్నప్పటికీ ఈ బావిలో వేడి నీళ్లు రావడంపై గ్రామస్తులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఐదారు రోజులుగా ఇలాగే రావడంతో బావికి ఉన్న విద్యుత్ మోటర్‌తో పాటు విద్యుత్ కనెక్షన్ తొలగించారు. అయినప్పటికీ పొగలు కక్కుతూ వేడినీరు వస్తున్నది. ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ ఈఏ అస్మితను వివరణ కోరగా ఆ నీటి శాంపిల్స్ మంచిర్యాల కార్యాలయానికి పంపినట్టు తెలిపారు.

'కగార్'ను తక్షణమే నిలిపివేయాలి

- ఎన్‌కౌంటర్లపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి
- న్యాయస్థానాలు సుమోటోగా విచారణ చేయాలి
- ఎన్‌కౌంటర్లన్నీ ప్రభుత్వ హత్యలే
- కగార్‌పై నిర్వహించిన సదస్సులో మేధావులు, వక్తలు

బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో సీపీఐ నిర్వహించిన సదస్సులో మాట్లాడుతున్న మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి. చిత్రంలో ఎమ్మెల్యే కూనంనేని, ప్రొఫెసర్ హరగోపాల్, సీనియర్ సంపాదకులు కే శ్రీనివాస్ సీపీఐ నాయకురాలు పశ్యపద్మ తదితరులు

హైదరాబాద్, జనవరి 29 (నమస్తే తెలంగాణ): ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మడ్ ప్రాంతంలో కొనసాగిస్తున్న 'ఆపరేషన్ కగార్'ను తక్షణమే నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని వామపక్ష నాయకులతోపాటు పలువురు మేధావులు డిమాండ్ చేశారు. అక్కడ జరుగుతున్న ఎన్‌కౌంటర్లపై సుప్రీంకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తితో విచారణ జరిపించి, దోషులను కఠినంగా శిక్షించాలని వారు కోరారు. 'నక్సల్స్ పట్ల కేంద్రప్రభుత్వ రాక్షస విధానాలను ఖండిద్దాం.. ప్రశ్నించే గొంతుకలను కాపాడుకుందాం' అనే అంశంపై సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం సదస్సు నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ప్రొఫెసర్ హరగోపాల్, మాజీ ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కే నాగేశ్వర్, మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ సంపాదకులు కే శ్రీనివాస్, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్యపద్మ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వీఎస్ బోస్, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాల్, వామపక్షాల నాయకులు డీజీ నరసింహారావు, చలపతిరావు, మురహరి తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ.. దేశంలో పరిస్థితులు దారుణంగా మారుతున్నాయని.. మాట్లాడినా, ప్రశ్నించినా అణచివేస్తున్నారని, నిర్బంధ వాతావరణం నెలకొన్నదని ఆందోళన వ్యక్తంచేశారు. బస్తర్ ఖనిజ సంపదను కార్పొరేట్లకు అప్పగిస్తామని, అడ్డొస్తే చెట్లతోపాటు మనుషులను కూడా తొలగిస్తామని ఛత్తీస్‌గఢ్ సీఎం మాట్లాడటం ఆందోళనకరమని పేర్కొన్నారు. రాజ్యం చట్టబద్ధమైన హద్దులు దాటి బలప్రయోగ శక్తి వంద రెట్లు పెరిగిందని తెలిపారు. కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. మావోయిస్టుల తరపున గొంతును వినిపిస్తామని స్పష్టం చేశారు. నక్సల్స్ పేరుతో ప్రజలను, ప్రశ్నించే వారిని చంపితే ఉరుకోబోమని హెచ్చరించారు. మావోయిస్టులు ప్రజల కోసం అడవిలో పనిచేస్తుంటే.. అమిత్ షా మాత్రం పెట్టుబడిదారుల కోసం ప్రజల మధ్య ఉంటూ ప్రజలనే చంపిస్తున్నారని ఆరోపించారు. 2026 మార్చి నాటికి దేశంలో ఒక్క మావోయిస్టు కూడా లేకుండా చేస్తామని అమిత్ షా చేసిన ప్రకటనపై ఆగ్రహం వ్యక్తంచేశారు. విప్లవ కళాకారులు, సమాజాన్ని ప్రశ్నించే ప్రతిఒక్కరూ కమ్యూనిస్టులేనని శ్రీశ్రీ, దాశరథి లాంటివారు చెప్పారని గుర్తుచేశారు.

నాయనమ్మ కండ్లలో ఆనందం కోసమే హత్య

సూర్యాపేట, జనవరి 29 (నమస్తే తెలంగాణ) : సూర్యాపేటలో కలకలం రేపిన కులోన్మాద హత్యలో విస్తుగొలిపే నిజాలు వెలుగులోకి వచ్చాయి. నాయనమ్మ కండ్లలో ఆనందం కోసమే మనుమండ్లు ప్రేమ పెండ్లి చేసుకున్న సోదరి భర్త కృష్ణను అతి కిరాతకంగా హత్య చేసినట్టు తేలింది. ఆ తరువాత కారులో శవాన్ని 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న నాయనమ్మ దగ్గరికి తీసుకెళ్లి చూపించి ఆమె కండ్లల్లో ఆనందం చూసినట్టు నిందితులు చెప్పడం విస్మయానికి గురిచేస్తున్నది. సూర్యాపేట పట్టణంలోని మామిళ్లగడ్డకు చెందిన వడ్ల కొండ కృష్ణ(32) అదే పట్టణంలోని పిల్లలమర్రికి చెందిన భార్గవి ప్రేమించుకున్నారు. కృష్ణది ఎస్సీ సామాజిక వర్గం కాగా, భార్గవి బీసీ. వీరి పెండ్లికి భార్గవి కుటుంబం ఒప్పుకోలేదు. ఆరు నెలల క్రితం వీరిద్దరు పెద్దలను ఎదిరించి వివాహం చేసుకున్నారు. దీంతో భార్గవి కుటుంబ సభ్యులు కృష్ణపై పగ పెంచుకున్నారు. ప్రధానంగా భార్గవి నాయనమ్మ కోట్ల బుచ్చమ్మ తన మనుమరాలు వద్దన్నా పెండ్లి చేసుకోవడంతో తరచూ మనుమండ్లను ఎగతాళి చేస్తూ మాట్లాడేది. వాడిని చంపితేనే మీరు సరైన మగాళ్లురా అంటూ వారిని ఉసి గొలిపేది. దీంతో భార్గవి సోదరులు కోట్ల నవీన్, వంశీ మరింత పగ పెంచుకొని కృష్ణను అంతమొందించాలని పథకం పన్నారు. స్నేహితుడైన బైరు మహేశ్ సహాయం తీసుకున్నారు. ఈ నెల 26న సాయంత్రం కృష్ణ తన స్కూటీపై మహేశ్ ఇంటికి రాగా ఇద్దరు కలిసి పిల్లలమర్రి శివారుకు వెళ్లి మందు తాగారు. మహేశ్ మద్యం తాగగా.. కృష్ణ కూల్‌డ్రింక్ మాత్రమే తీసుకున్నట్టు తెలిసింది. కొద్దిసేపటి తరువాత మహేశ్ పక్కకు వెళ్లి నవీన్, వంశీకి ఫోన్ చేసి రమ్మన్నాడు. ఇంటికి వెళ్దామని కృష్ణ స్కూటీ తీస్తుండగా మహేశ్ వెనుక కూర్చొని కృష్ణ గొంతుకు అడ్డంగా చేయి వేసి గట్టిగా నొక్కుతుండగా నవీన్, వంశీ పరుగెత్తుకొని వచ్చి రాళ్లతో కొట్టి హత్య చేశారు. హత్యానంతరం నవీన్ తన కారు డిక్కీలో కృష్ణ శవాన్ని ఉంచాడు. పాత సూర్యాపేటలో బంధువుల ఇంట్లో ఫంక్షన్‌లో ఉన్న వాళ్ల నాయనమ్మ దగ్గరికి తీసుకెళ్లి శవాన్ని చూపించారు.

12,500 లంచం తీసుకుంటూ..

ఏసీబీకి చిక్కిన లింగంపేట ఎస్సై

వినాయక్‌నగర్, జనవరి 29: నిజామాబాద్ మండంలం బోర్గాం(పీ) వద్ద ఉన్న కార్ బజార్ నిర్వాహకుడి స్వామి చిరంజీవి అనే వ్యక్తికి కారును విక్రయించాడు. చిరంజీవి లోన్ డబ్బులు చెల్లించకపోవడంతో మొదటి యజమాని రాజేశ్‌కు నోటీసులు వచ్చాయి. దీంతో అతడు లింగంపేట ఎస్సై సుధాకర్‌కు ఫిర్యాదు చేశారు. సదరు ఎస్సై కార్‌బజార్ నిర్వాహకుడికి ఫోన్ చేసి కేసు నమోదుకాకుండా ఉండడానికి 30 వేలు లంచం డిమాండ్ చేశారు. దీంతో అతడు 12,500 ఇస్తానంటూ ఒప్పందం కుదుర్చుకొని, ఏసీబీని ఆశ్రయించారు. స్వామి ఎస్సైకి 12,500 ఇస్తుండగా ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

సహోద్యోగి నుంచి 15 వేలు లంచం

ఏసీబీకి చిక్కిన పశు వైద్యాధికారి

ఉట్నూర్ రూరల్, జనవరి 29: ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం ఉద్యానాయక్ తండా పశు వైద్యాధికారి రాథోడ్ రమేశ్ బుధవారం 15 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉద్యానాయక్‌తండా పశువైద్య కార్యాలయంలో వెటర్నరీ అసిస్టెంట్ జుగునాక మాధవ్‌రావు 6 నెలల క్రితం నార్నూర్‌కు బదిలీపై వెళ్లాడు. తనకు రావాల్సిన రెండు నెలల వేతనం మంజూరు చేయించాలని పశువైద్యాధికారికి విన్నవించగా లంచం డిమాండ్ చేశాడు. 15 వేలకు ఒప్పందం కుదిరింది. బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. రమేశ్ 15 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ డీఎస్పీ విజయ్‌కుమార్ అదుపులోకి తీసుకున్నారు.

ఇసుక అక్రమార్కులపై తిరగబడ్డ గిరిజనం

- అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల అడ్డగింత
- గిరిజన యువతకు డబ్బు ఆశచూపి ట్రాక్టర్ పనులకు..
- అనుభవం లేక అతివేగంతో ట్రాక్టర్ డ్రైవింగ్‌తో ప్రమాదాలు
- పట్టించుకోని రెవెన్యూ, మైనింగ్, ఫారెస్ట్, పోలీస్ శాఖల అధికారులు

మంగళవారం రాత్రి రోడ్డుపై ఇసుక ట్రాక్టర్లకు అడ్డుగా ఉన్న గ్రామస్తులు(ఫైల్)

ఇల్లెందు, జనవరి 29 : ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న అక్రమార్కులకు గిరిజన బిడ్డలు అడ్డుపడ్డారు. మామూళ్ల మత్తులో తూగుతున్న అధికారులు, ప్రజాప్రతినిధుల అండదండలతో యథేచ్ఛగా దందా కొనసాగిస్తున్న ఇసుకాసురులకు బుద్ధి చెప్పారు. అనుమతులు లేకుండా ట్రాక్టర్లలో ఇసుక తరలిస్తున్న వారిని పట్టుకుని అధికారులకు అప్పగించారు. ఎలాంటి అనుమతులు లేకుండా టేకులపల్లి మండలం సంపత్‌నగర్, గంగారం, మొట్లగూడెం, మేల్లమడుగు, శంభునిగూడెం, బొమ్మనపల్లి, చంద్రుతండా, సూర్యతండా, కొత్తతండా, మంగ్యాతండాల మీదుగా ప్రతిరోజు ఇల్లెందు, కారేపల్లి, కొత్తగూడెం, తిమ్మారావుపేట, ఖమ్మం వరకు ఇసుకను ట్రాక్టర్లలో అక్రమంగా తరలిస్తూ రూ.లక్షల్లో సంపాదిస్తున్నారు. రాత్రి సమయంలో తమ వాహనాలను ఇష్టారీతిన నడుపుతూ వీలైనంత ఎక్కువగా ఇసుకను బయటకు చేరవేస్తున్నారు. ఇసుక ట్రాక్టర్లకు డ్రైవర్లుగా పనిచేసే గిరిజన యువకులకు డ్రైవింగ్ లైసెన్స్‌లు లేకపోవడం, మద్యం సేవించి నడుపుతుండడంతో ప్రమాదాలు జరిగి పలువురు మృతిచెందిన ఘటనలు సైతం ఉన్నాయి. టేకులపల్లి నుంచి ప్రతిరోజూ 80 నుంచి 120 ట్రాక్టర్లు ఇసుక రవాణా చేస్తున్నారంటే వారి దందా ఏ స్థాయిలో నడుస్తుందో అర్థం చేసుకోవచ్చు.

గిరిజన యువతే లక్ష్యంగా దందా..

మారుమూల ప్రాంతాల్లో గిరిజన యువతకు డబ్బు ఆశ చూపి ట్రాక్టర్‌ను ఇసుక లోడింగ్‌కి తీసుకెళ్లి వారికి మద్యం, గుట్కాలను అలవాటు చేసి తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు.. ఆరు కాయలుగా సాగిస్తున్నారు. ఇసుక రవాణా పనులకు వెళ్లిన యువకులు 18 నుంచి 30 ఏళ్లున్న వారు కావడం.. వీరు రాత్రి వేళ నిద్రను తట్టుకునేందుకు మద్యం, గుట్కాలకు అలవాటు పడి బానిసలవుతున్నారు. ఆరోగ్యాలను సైతం పాడు చేసుకుంటున్నారు.

ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్న గ్రామస్తులు

మంగళవారం రాత్రి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను లచ్చగూడెం గ్రామస్తులు అడుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజూ మా గ్రామం మీదుగా రాత్రి సమయంలో అతివేగంగా ట్రాక్టర్లు వెళ్తున్నాయని తెలిపారు. ట్రాక్టర్లు వచ్చే సమయంలో రోడ్డుపై వెళ్లాలంటే భయం భయంగా ఉంటుందని, అతివేగం, అనుభవం లేని డ్రైవర్లు ట్రాక్టర్లు నడపడం వల్ల రాత్రి ఎటు నుంచి ఏ ప్రమాదం ముంచుకొస్తుందో అర్థంకాని పరిస్థితి నెలకొందన్నారు. ఇసుక అక్రమ రవాణాను ప్రభుత్వం వెంటనే అరికట్టాలని, రవాణాదారుల నుంచి మా ప్రాంత యువకులను కాపాడాలని కోరుతున్నారు.

అధికారులు దృష్టి సారించాలి..

గతంలో టేకులపల్లి మండలం శంభునిగూడెంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇసుక ర్యాంపు ఉండేది. కానీ.. ఆ ర్యాంపు ప్రస్తుతానికి పూర్తిగా బంద్ కావడంతో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతున్నది. గ్రామపంచాయతీలు, ప్రభుత్వ ఆదాయానికి గండి పెడుతున్న ఇసుకాసురులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, దీనిపై ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

గ్రామంలో నిలిచి పోయిన ఇసుక ట్రాక్టర్లు

అక్రమంగా రవాణా చేస్తే చర్యలు..

అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. ఇసుక అక్రమ రవాణాపై సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజలు సమాచారం అందిస్తే తరలించే వారిపై కేసులు నమోదు చేస్తాం. ఇసుక అక్రమ రవాణాను కట్టడి చేయడానికి రెవెన్యూ, మైనింగ్, అటవీ శాఖ అధికారులు కోరితే వారికి సహకరిస్తాం. ఏ సమయంలోనైనా పోలీసు శాఖ తరపున పూర్తి సహకారం అందిస్తాం.

– సీఐ తాటిపాముల సురేశ్

ఆశ్రమ గురుకుల వసతిగృహంలో కలెక్టర్ తనిఖీ

మాట్లాడుతున్న కలెక్టర్ జితేశ్ వి పాటిల్

పాల్వంచ టౌన్, జనవరి 29: పాల్వంచలోని గిరిజన బాలుర గురుకుల పాఠశాలను, వసతిగృహాన్ని కలెక్టర్ జితేశ్ వి పాటిల్ బుధవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ మమేకమయ్యారు. వారికి అందుతున్న ఆహారం గురించి, ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిని స్వయంగా నోట్ చేసుకున్నారు. మంచినీటి ట్యాపుల లీకేజీని గమనించి స్వయంగా ట్యాప్ బిగించారు. డ్రైవింగ్ హాల్, క్లాస్ రూమ్‌లు, పరిసరాలు, స్టోర్స్, వంట గదులను తనిఖీ చేశారు. కిచెన్ షెడ్‌లో విద్యార్థులకు వడ్డించడానికి సిద్ధంగా ఉన్న భోజనాన్ని పరిశీలించారు. పాఠశాల హెచ్ఎం భద్రు, సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

గిరిజన మహిళలు ఆర్థికంగా ఎదగాలి

భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్

భద్రాచలం, జనవరి 29 : ఐటీడీఏ ద్వారా అందిస్తున్న పథకాలను గిరిజన మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఐటీడీఏ పీవో రాహుల్ ఆకాంక్షించారు. భద్రాచలం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నెలకొల్పిన శ్రీలక్ష్మీ గణపతి మహిళా ట్రైబల్ లియాబిలిటీ గ్రూప్ న్యూట్రిషన్ మిక్స్ అండ్ డ్రైమిక్స్ యూనిట్‌ను బుధవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుద్యోగ గిరిజన యువతులు రూ.24 లక్షల సబ్సిడీని సద్వినియోగం చేసుకుని రూ.40 లక్షల వ్యయంతో న్యూట్రిషన్ డ్రైమిక్స్ యూనిట్ నెలకొల్పడం మంచి పరిణామమన్నారు. నిరుద్యోగ యువతులు ఇలాంటి చిన్నతరహా పరిశ్రమలు నెలకొల్పుకుని ఆర్థికంగా అభివృద్ధి సాధించడమే ఐటీడీఏ ప్రధాన లక్ష్యమన్నారు.

యూనిట్ సభ్యులకు పీవో సాయం..

సూరప్ప ఫ్లయాష్ మేకింగ్ బ్రిక్స్ యూనిట్‌తో సిమెంటు ఇటుకలు తయారు చేసి వాటి అమ్మకాల ద్వారా జీవనోపాధి పొందడమే కాకుండా మరో పది మందికి ఉపాధి కల్పించడంతో యూనిట్ సభ్యులకు రెండో విడతగా రూ.9 లక్షల చెక్కును ఐటీడీఏ పీవో రాహుల్ అందజేశారు. ఈ యూనిట్‌తో మరికొందరికి ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఏపీవో డేవిడ్‌రాజ్, జేడీఎం హరికృష్ణ, రామ్‌కుమార్, రామమ్మ, రాధమ్మ, క్రాంతి, ఆంజనేయులు, మానస, రాధమ్మ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత

మణుగూరు టౌన్, జనవరి 29: సీలేరు నుంచి మణుగూరు మీదుగా హైదరాబాద్ తరలిస్తున్న ఒక కేజీ 600 గంజాయిని మణుగూరు పోలీసులు బుధవారం రాత్రి పట్టుకున్నారు. ఎస్ఐ రంజిత్ తెలిపిన వివరాలు... మణుగూరు స్థానిక సురక్షా బస్టాండ్‌లో నార్కోటిక్ డాగ్ రీనాతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. నార్కోటిక్ డాగ్ ద్వారా దానం శశికృష్ణ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేశారు.

సమాజాభివృద్ధి కార్యక్రమాలు అభినందనీయం

బూర్గంపహాడ్, జనవరి 29: సమాజాభివృద్ధికి పాల్వంచ నవ లిమిటెడ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని తహసీల్దార్ ముజాహిద్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రహరీని, వాష్ రూములను బుధవారం ప్రారంభించారు. తరగతి గదులకు ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు, వాష్ రూమ్స్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించడంలో నవ లిమిటెడ్ ఎంతో కృషి చేస్తున్నదని అన్నారు. నవ లిమిటెడ్ జనరల్ మేనేజర్ ప్రసాద్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శంకర్, లైజన్ ఆఫీసర్ ఖాదరేంద్రబాబు, పాఠశాల హెచ్ఎం పద్మ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల వేధింపులు తాళ లేక.. యువకుడి ఆత్మహత్యాయత్నం!

రామవరం, జనవరి 29: తాను దొంగతనం చేయనప్పటికీ ఆ కేసును తనపై వేసుకోవాలంటూ తనను మానసికంగా, శారీరకంగా పోలీసులు హింసిస్తున్నారని, తనకు చావే శరణ్యమని ఒక యువకుడు సెల్‌టవర్ ఎక్కి ఆత్మహత్యకు యత్నించిన ఘటన కొత్తగూడెం రుద్రంపూర్‌లో బుధవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. చుంచుపల్లి మండలం ధన్బాద్ పంచాయతీలో నివాసం ఉండే కొమరెల్లి అరుణ్.. ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. గతంలో ఇతడిపై ఒక చోరీ కేసు కూడా నమోదైంది. జైలుకు వెళ్లి వచ్చాడు. ఇటీవల ధన్బాద్‌లో ఒక చోరీ జరిగిన నేపథ్యంలో పోలీసులు విచారణ కోసం పలుమార్లు ఇతడిని స్టేషన్‌కు పిలిపించారు. అయితే, ఈ కేసులో పోలీసులు తనను మానసికంగా, శారీరకంగా చిత్రహింసలకు గురి చేశారని సదరు యువకుడు ఆరోపించారు. ఇంటికెళ్తే తన భార్య కూడా తనను దొంగననే ముద్ర వేస్తోందని, తన పిల్లలతో కలిసి చదివే తోటి చిన్నారులు కూడా తన తండ్రి దొంగ అని ఆట పట్టిస్తున్నారని అన్నారు. అయితే, ఈ పరిణామాల నేపథ్యంలో మానసికంగా కుంగిపోయిన అరుణ్.. బుధవారం రాత్రి రుద్రంపూర్‌లోని బీఎస్ఎన్ఎల్ టవర్ ఎక్కాడు. దీంతో కుటుంబ సభ్యులు అతడికి నచ్చజెప్పి కిందికి దింపారు. ఈ సందర్భంగా అక్కడకు వచ్చిన పోలీసులతో వాగ్వాదం చేశాడు. 'మీరు చేస్తున్న చిత్రహింసల వల్లనే నేను ఆత్మహత్యకు పాల్పడాలనుకున్నాను. మీ అందరి పేర్లూ రాసి నేను చనిపోతాను' అంటూ అందరి ముందు చెప్పడం గమనార్హం

సెల్‌టవర్ ఎక్కిన యువకుడు

SUPER HIT... నేడే చూడండి

PVR ఆర్.కె - బంజారాహిల్స్ 4.55PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.40PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.55PM
PVR నెక్షస్ మాల్ - కూకట్‌పల్లి 1.00PM
PVR గలేరియా - పంజాగుట్ట 7.55PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 11.00PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 10.55PM
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 1.35PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 4.30PM
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 7.05PM
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 10.40PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.15PM
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 2.30PM
INOX సత్వనెక్లిస్ మాల్ - కవాడీగూడ 4.00PM
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 1.40PM
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి 2.40PM
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి 1.15PM
Cinepolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 1.15PM
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 4.55PM
Cinepolis సుధ - శాలిబండ 2.10PM
Cinepolis టీఎస్ఆర్ ఎ/సి - కొంపల్లి 4.20,11.00PM
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 1.35PM
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 1.00PM
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 12.00PM
ఎంక్యూబ్ - అత్తాపూర్ 4.35PM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 1.25,10.30PM
ఎం.జె.ఆర్ - నారపల్లి 1.40PM
జిపిఆర్ - కూకట్‌పల్లి 10.45AM
ఎఎంబి - గచ్చిబౌలి 1.05PM
ఎఎఎ - అమీర్‌పేట్ 10.00,7.40PM
లక్ష్మీకళ - మూసాపేట్ 2.30PM
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.40PM
ఎఎంఆర్ - మౌలాలి 10.40AM
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 10.30PM
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 4.40PM
మీరజ్ సినిమాస్ - చందానగర్ 10.30PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.20PM
లక్ష్మీనరసింహ - మియాపూర్ 4.20PM
సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.25,7.35PM
జెపి ఎ/సి - చందానగర్ 1.45,10.40PM
పివిఆర్ యస్ఆర్ - వరంగల్
పివిఆర్ వేణుమాల్ - నిజామాబాద్
పివిఆర్ బీవన్ రెడ్డి - ఆర్మూర్
ఏషియన్ తిరుమల - సూర్యాపేట
ఆర్ఆర్ శ్రీనివాస - కరీంనగర్
ఎబిఆర్ సినిమాస్ - కరీంనగర్
విట్రోస్ ఎ/సి - మిర్యాలగూడ
జెమిని - మంచిర్యాల
వెంకటేశ్వర - గద్వాల్
మీరజ్ ఎ/సి - రాయచూర్

SANKRANTI BLOCK BUSTER
విజయవంతమైన 3 వ వారం



సుదర్శన్ 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
PVR ఆర్.కె - బంజారాహిల్స్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR నెక్షస్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ - మూసారంబాగ్
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి
PVR PRISM మాల్ - గచ్చిబౌలి
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి
Cin